# ANDHRA KESARI UNIVERSITY ::ONGOLE

## Model Syllabus for 4-Year UG Honours in B.A. (Special Telugu) as Major in consonance with Curriculum framework w.e.f. AY 2025-26

### COURSE STRUCTURE (for Semester I to VI)

| Year | Semester | Course | Title of the Course | No. of Hrs /Week | No. of Credits |
|---|---|---|---|---|---|
| I | I | 1 | ప్రాచీన కవితా పరిచయం | 4 | 4 |
| | | 2 | ఆధునిక కవితా పరిచయం | 4 | 4 |
| | II | 3 | ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర | 4 | 4 |
| | | 4 | ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర | 4 | 4 |
| II | III | 5 | ప్రాచీన కావ్యం | 4 | 4 |
| | | 6 | ఆధునిక కావ్యం | 4 | 4 |
| | | 7 | ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శ | 4 | 4 |
| | IV | 8 | బాలవ్యాకరణం | 4 | 4 |
| | | 9 | జానపద విజ్ఞానం | 4 | 4 |
| | | 10 | మాధ్యమాలకు రచన | 4 | 4 |
| III | V | 11 | తెలుగుభాషా చరిత్ర | 4 | 4 |
| | | | | | |
| | | 12 A | తెలుగు భాషాస్వరూపం | 4 | 4 |
| | | OR | | | |
| | | 12 B | తెలుగుబోధన పద్ధతులు | 4 | 4 |
| | | | | | |
| | | 13 A | అనువాద రచన | 4 | 4 |
| | | OR | | | |
| | | 13 B | తెలుగు రచనా రీతులు | 4 | 4 |
| | | | | | |
| | VI | 14 A | తెలుగు నాటకం | 4 | 4 |

SEMESTER-III

COURSE 5: ప్రాచీన కావ్యం

| Theory | Credits: 4 | 4 hrs/week |
|---|---|---|

అభ్యసన లక్ష్యాలు

1. శ్లేష కవి చక్రవర్తిగా ప్రసిద్ధుడైన రామరాజభూషణుని పరిచయం, రచనలు, కవితా లక్షణాలను తెలియజేయడం
2. ప్రబంధ ప్రక్రియను ప్రబంధ లక్షణాలను, వసు చరిత్ర కావ్య వైశిష్ట్యాన్ని గ్రహించేలా చేయడం
3. గిరిక బాల్యం, విద్యాభ్యాసం అనే ఘట్టాల ద్వారా రామరాజభూషణుని శ్లేష చమత్కారాల పట్ల అవగాహన పెంపొందింప జేయడం
4. గిరిక, వసురాజుల మనస్తత్వ చిత్రణ ద్వారా కవి వర్ణనా నైపుణ్యాన్ని గుర్తించడం
5. పుష్పాపచయము మొదలైన ఘట్టాల ద్వారా కవి పద ప్రయోగ నైపుణ్యాన్ని గమనించడం

ప్రాచీన కావ్యం - పాఠ్యప్రణాళిక

**యూనిట్ I రామరాజ భూషణుడు**

1. కవి పరిచయం
2. కవిత్వ లక్షణాలు
3. రచనలు
4. అష్ట దిగ్గజ కవులు

**యూనిట్ II వసు చరిత్రము**

5. ప్రబంధ లక్షణాలు
6. కావ్య పరిచయం
7. కావ్యేతివృత్తం
8. కావ్య వైశిష్ట్యం

**యూనిట్ III వసు చరిత్ర - తృతీయాశ్వాసం (ప్రథమ భాగం 1-61 పద్యాలు)**

9. ఇంద్రుని ప్రశంస (1-18 పద్యాలు)
10. గిరిక బాల్యం (19 – 37 పద్యాలు)
11. గిరికా వసురాజుల ప్రణయం (38- 61 పద్యాలు)
12. శ్లేష చమత్కారాలు

**యూనిట్ IV వసు చరిత్ర - తృతీయాశ్వాసం (ద్వితీయ భాగం 62-120 పద్యాలు)**

13. గిరికా వసురాజుల ప్రణయం (62 - 78 పద్యాలు)
14. వసురాజ విరహం (79 -98 పద్యాలు)
15. గిరికా విరహం (99- 120 పద్యాలు)
16. శ్లేష చమత్కారాలు

**యూనిట్ V వసు చరిత్ర – తృతీయాశ్వాసం (తృతీయ భాగం 121-185 పద్యాలు)**

17. గిరికను చెలులు ఓదార్చడం (121-148 పద్యాలు)

18. పుష్పాపచయము (149 - 178 పద్యాలు)

19. శిశిరోపచారములు (179 – 185 పద్యాలు)

20. శ్లేష చమత్కారాలు

<u>ఆధార గ్రంథాలు</u>

1. వసు చరిత్రము. 2001. శ్రీ రామ రాజ భూషణ కవి ప్రణీతము, శ్రీ తేవ పెరుమాళ్లయ్య తంజనగరం (వ్యా.), శ్రీ రామ రాజ భూషణ సాహిత్య పరిషత్.

2. వసు చరిత్రము. 2013. రామ రాజ భూషణుడు, దొరస్వామి శర్మ, రావూరి (పరి.), విజయవాడ; ఎమెస్కో బుక్స్

<u>సూచించబడిన సహపాఠ్య కార్యకలాపాలు</u>

1. ఎంపిక చేసిన పద్యాలను విద్యార్థుల చేత పఠింపజేయడం, ఆలపింప చేయడం ద్వారా కవి సంగీత, సాహిత్య, శాస్త్ర పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకోవడం
2. వసు చరిత్ర వైశిష్ట్యాన్ని తెలుసుకోవడానికి విద్యార్థుల చేత ప్రబంధ లక్షణాలను అన్వయింపజేయడం
3. కవి శ్లేష చమత్కారాలను గమనించడం కోసం ఎంపిక చేసిన పద్యాలను విద్యార్థుల చేత పరిశీలింప జేయడం
4. కవి వర్ణనా నైపుణ్యాన్ని గ్రహించడానికి విద్యార్థులకు బృంద చర్చ నిర్వహించడం
5. కవి పద ప్రయోగ వైచిత్రిని తెలుసుకోవడానికి ప్రహేళిక (క్విజ్) వంటి భాషా క్రీడలను నిర్వహించడం

<u>ప్రతి పదార్థ, కంఠస్థ పద్యాలు</u>

**వసు చరిత్ర - తృతీయాశ్వాసం (ప్రథమ భాగం 1-61 పద్యాలు)**

జలకము లార్చి ...... జోలపాడుచున్ (3-27)
వెలదుల్ దానును ........... క్రీడింతురబ్బాలతోన్ (3-29)
గురుసవిధ ప్రదేశమున ....... సఖీతతి కట్టివ యాఁబ్రియమునన్ (3-30)
పంకజపాణి ...... హల్లక కలాపము లుంచు నదీలలామయున్ (3-31)
అనగుంగ్రీడల ...... తత్ప్రాప్తంబు గావించుచున్ (3-32)
వీణావాదన వేళలన్....... గిరి యాత్మశ్రీ ప్రభావంబునన్ (3-34)
తొలుదొలుతన్ ...... నవలా నవలాలిత దృష్టి జాలముల్ (3-49)

**వసు చరిత్ర - తృతీయాశ్వాసం (ద్వితీయ భాగం 62-120 పద్యాలు)**

వినికలకంకు ఘోష ....... మదిం దలపోయుచున్నెడన్ (3-71)
శతపత్రేక్షణ వెంటనంటిన ...... గురుదుర్నీలన్మరుల్లోలమై (3-75)
అవనీనాథుడు వల్కుఁ ...... మామకమనః కంజాతముం బోలెడిన్ (3-84)
అతివగురుండు ....... సందియ మందనేటికిన్ (3-88)
అవనీభర్త వినూతనాతను ..... సంపత్పేటికిన్ వీటికిన్ (3-91)
లలనా రత్నము ....... భటుశాస్త్ర శ్రేణికాభోసమున్ (3-100)
అమ్మక చెల్ల ....... కన్యలు ధన్యలుగా వసుంధరన్ (3-113)

**వసు చరిత్ర – తృతీయాశ్వాసం (తృతీయ భాగం 121-185 పద్యాలు)**

ఇచ్చ హితాహితంబు ....... పాంసుల పంకజావకుల్ (3-122)

సారస కైరవంబులకు ...... మనోజ ధాటికిన్ (3-129)
పరిమిళిత ప్రవాళ ...... శుకమండలి యాడెడిఁ గంటె పైపయిన్ (3-135)
వనజముఖుల్గనుంగొని .... నొక్క సరోలలామమున్ (3-153)
ఆట కొలంకునం గరగి ........ దల చూపెనో యనన్ (3-164)
కొండట విల్లు ....... యంటినఁ గండుతూపులన్ (3-174)
ఆ వాక్యంబులో ......... గనుఁ గల్వ విప్ప నాళీజనుల్ (3-183)

## అభ్యసన ఫలితాలు

1. ప్రాచీన తెలుగు సాహిత్యంలోని ప్రబంధ ప్రక్రియా వైశిష్ట్యాన్ని గుర్తిస్తారు.
2. రామరాజభూషణుని కల్పనా చాతుర్యాన్ని తెలుసుకోవడం ద్వారా కల్పనా నైపుణ్యాన్ని పెంపొందించుకుంటారు.
3. శ్లేష, చమత్కారాలను అవగాహన చేసుకోవడంవల్ల విద్యార్థుల సంభాషణా నైపుణ్యం, వర్ణనా నైపుణ్యం పెంపొందించుకోగలరు.
4. ప్రబంధ ప్రక్రియలోని పద్యాలను చదవడం ద్వారా వర్ణనా నైపుణ్యం పెంపొందుతుంది.
5. పద ప్రయోగాల అవగాహన ద్వారా విద్యార్థులు తెలుగు భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారు.

## ప్రశ్నాపత్ర నమూనా

అ – విభాగము 5x4=20 మా.

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి, ఐదింటికి సమాధానం రాయమనాలి.

ఆ - విభాగము 5x10=50 మా,

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.

## SEMESTER-III

### COURSE 6: ఆధునిక కావ్యం

**Theory** | **Credits: 4** | **4 hrs/week**

<u>అభ్యసన లక్ష్యాలు</u>

1. అభ్యుదయ కవిత్వ నాయకునిగా శ్రీశ్రీ గురించి తెలియజేయడం
2. అభ్యుదయ కవిత్వం పట్ల అవగాహన పెంపొందింప జేయడం
3. ఈ పాఠ్యాంశం ద్వారా మహాప్రస్థాన కావ్య వైశిష్ట్యాన్ని గ్రహింప జేయడం
4. మహాప్రస్థానంలోని మార్క్సిజమ్ ప్రభావాన్ని గుర్తింప జేయడం
5. ఈ ఖండికల ద్వారా శ్రీశ్రీ భావజాలాన్ని, అభ్యుదయ కవితా ధోరణిని పరిచయం చేయడం

### ఆధునిక కావ్యం - పాఠ్యప్రణాళిక

**యూనిట్ I - శ్రీరంగం శ్రీనివాస రావు (శ్రీ శ్రీ)**

1. కవి పరిచయం
2. రచనలు
3. కవిత్వ శైలి
4. సమకాలీన అభ్యుదయ కవుల పరిచయం - దాశరథి, శ్లిష్టా, అనిశెట్టి, పఠాభి

**యూనిట్ II - అభ్యుదయ కవిత్వం**

5. అభ్యుదయ కవిత్వ నేపథ్యం
6. అభ్యుదయ కవిత్వ లక్షణాలు
7. అభ్యుదయ కవిత్వ విశిష్టత
8. అభ్యుదయ కావ్యాల పరిచయం - త్వమేవాహం, వజ్రాయుధం, రుధిర జ్యోతి, ఉదయం

**యూనిట్ III - మహాప్రస్థానం – మొదటి భాగం**

9. మహాప్రస్థానం
10. జయభేరి
11. ఋక్కులు
12. అవతారం
13. భాటసారి

**యూనిట్ IV - మహాప్రస్థానం – రెండవ భాగం**

14. ఐ
15. శైశవ గీతి
16. భిక్షువర్షీయసి
17. అద్వైతం
18. మిథ్యావాదం

**యూనిట్ V - మహాప్రస్థానం – మూడవ భాగం**

19. ప్రతిజ్ఞ
20. కవితా! ఓ కవితా
21. నవ కవిత
22. దేశ చరిత్రలు
23. జగన్నాథుని రథచక్రాలు

**ఆధార గ్రంథాలు**

మహాప్రస్థానం – శ్రీశ్రీ

జగన్నాథుని రథచక్రాలు కె.వి.రమణారెడ్డి

**సూచించబడిన సహపాఠ్య కార్యకలాపాలు**

1. శ్రీశ్రీ గురించి విద్యార్థులకు ప్రహేళిక నిర్వహణ
2. అభ్యుదయ కవిత్వం పై బృంద చర్చ
3. శ్రీ శ్రీ కవితలను లయబద్ధంగా పఠింపజేయడం/ ఆలపింప చేయడం
4. శ్రీశ్రీ కావ్య ప్రతీకలు, కవితా శైలిపై వక్తృత్వ పోటీల నిర్వహణ
5. ఈ పాఠ్యాంశాల అవగాహనతో విద్యార్థుల చేత వచన కవితా రచనలను చేసే విధంగా ప్రోత్సహించడం

**అభ్యసన ఫలితాలు**

1. అభ్యుదయ కవిత్వ ఉద్యమ నాయకునిగా శ్రీశ్రీ ఎందుకు గుర్తించబడ్డాడో తెలుసుకోగలరు.
2. తెలుగు సాహిత్యంలో అభ్యుదయ సాహిత్య ప్రత్యేకతను తెలుసుకుంటారు.
3. ఈ కవితా ఖండికల ద్వారా అభ్యుదయ కవిత్వ తాత్విక భూమికను, మార్క్సిజమ్ ప్రభావాన్ని అర్థం చేసుకుంటారు.
4. మహాప్రస్థానంలోని సామాజిక తాత్విక దృష్టిని గమనించగలరు.
5. అభ్యుదయ కవిత్వ అభ్యాసం వల్ల కవితా నిర్మాణ శక్తి పెంపొందుతుంది.

**ప్రశ్నాపత్ర నమూనా**

అ – విభాగము 5x4=20 మా.

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు – ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి ఐదింటికి సమాధానం రాయమనాలి.

ఆ – విభాగము 5x10=50 మా,

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు–ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.

**SEMESTER-III**

## COURSE 7: ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శ

**Theory** **Credits: 4** **4 hrs/week**

<u>అభ్యసన లక్ష్యాలు</u>

1. కవి, కావ్యం,నిర్వచనాలు, ప్రాముఖ్యం, కావ్య హేతువులు, కావ్య ప్రయోజనాలను పరిచయం చేయడం
2. అలంకార శాస్త్ర పరిచయం, సిద్ధాంతాలు, ప్రసిద్ధ ఆలంకారికుల గురించి తెలియ జేయడం
3. అలంకార శాస్త్ర సిద్ధాంతాలైన రసము, ధ్వనిని స్థూలంగా పరిచయం చేయడం
4. తెలుగు సాహిత్య విమర్శ పుట్టుక, వికాసం, విమర్శకుల లక్షణాలు, రకాలు, విమర్శ మౌలిక లక్షణాలను తెలియజేయడం
5. ప్రాచీన తెలుగు సాహిత్యంలో విమర్శనాంశాలను అవగతం చేయడం

**<u>ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శ - పాఠ్యప్రణాళిక</u>**

**యూనిట్ I. కవి-కావ్యం - పరిచయం**

1. కవి, కావ్యం - నిర్వచనాలు
2. కావ్యహేతువులు
3. కావ్య భేదాలు
4. కావ్య ప్రయోజనాలు.

**యూనిట్ II. అలంకారశాస్త్రం**

5. అలంకారశాస్త్ర పరిచయం – ప్రాధాన్యం
6. అలంకారశాస్త్ర సిద్ధాంతాలు – సంక్షిప్త పరిచయం (అలంకార, గుణ, రీతి, వక్రోక్తి సిద్ధాంతాలు)
7. ప్రసిద్ధ సంస్కృత ఆలంకారికులు - భరతుడు, ఆనందవర్ధనుడు, జగన్నాథుడు
8. ప్రసిద్ధ తెలుగు ఆలంకారికులు – విద్యానాథుడు, విన్నకోట పెద్దన, రామరాజభూషణుడు

**యూనిట్ III. అలంకార శాస్త్ర సిద్ధాంతాలు**

9. రస సిద్ధాంతం – పరిచయం
10. రస సంఖ్య, రసం యన్నిష్ఠం, రస రాజము
11. ధ్వని సిద్ధాంతం – పరిచయం
12. శబ్ద శక్తులు (అభిధ, లక్షణ, వ్యంజన)

**యూనిట్ IV. తెలుగు సాహిత్య విమర్శ**

13. తెలుగు సాహిత్య విమర్శ - పుట్టుక – వికాసం
14. దక్కను కవుల చరిత్ర – కావలి రామస్వామి (సంక్షిప్త పరిచయం)
15. విమర్శకుల రకాలు
16. విమర్శ మౌలిక లక్షణాలు

**యూనిట్ V. ప్రాచీన తెలుగు సాహిత్యం – విమర్శనాంశాలు**

17. కావ్య అవతారికలు – పరిచయం
18. లక్షణ గ్రంథాలు – పరిచయం
19. గ్రంథ పరిష్కరణలు – పరిచయం
20. టీకలు – పరిచయం

## ఆధార గ్రంథాలు

1. కావ్యాలంకార సంగ్రహం – (వ్యా) సన్నిధానం సూర్య నారాయణ శాస్త్రి
2. సాహిత్య దర్శనం - కె. వి. ఆర్. నరసింహం
3. సాహిత్య శిల్ప సమీక్ష – పింగళి లక్ష్మీ కాంతం
4. సాహిత్య సోపానములు - దివాకర్ల వేంకటావధాని
5. ప్రాచీన సంస్కృత ఆలంకారిక గ్రంథాలు - పుల్లెల శ్రీరామ చంద్రుడు
6. విమర్శ మౌలిక లక్షణాలు - ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య

## సహ పాఠ్య కార్యక్రమాలు

1. నిర్దేశించిన పాఠ్యాంశాల ఆధారంగా ప్రహేళికలు నిర్వహించడం
2. ఆలంకారకులపై బృంద చర్చ నిర్వహణ
3. అలంకార శాస్త్ర సిద్ధాంతాలపై విమర్శనాత్మక వ్యాసాలు రాయించడం
4. సాహిత్య విమర్శ పుట్టుక వికాసంపై వకృత్వ పోటీలు జరపడం
5. ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శనాంశాలపై అసైన్మెంట్ ప్రాజెక్ట్ చేయించడం

## అభ్యసన ఫలితాలు

1. కవి, కావ్యం, కావ్య హేతువులు, కావ్య ప్రయోజనాలపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుంది.
2. సాహిత్య విమర్శలో అలంకార శాస్త్ర ప్రాముఖ్యతను గుర్తిస్తారు.
3. అలంకార శాస్త్ర సిద్ధాంతాల పరిచయం కావ్యాన్ని సరిగ్గా అంచనా వేయడానికి తోడ్పడుతుంది.
4. తెలుగు సాహిత్య విమర్శ పుట్టుక, వికాసాల అభ్యసనం సాహిత్యాన్ని సరిగ్గా గ్రహించేలా చేయడంతో పాటు సాహిత్యాన్ని విద్యార్థులకు సన్నిహితం చేస్తుంది.
5. ప్రాచీన విమర్శనాంశాల అధ్యయనం నేటి సాహిత్య విమర్శకు తద్వారా విమర్శకు దిశా నిర్దేశం చేయగలదు.

## ప్రశ్నాపత్ర నమూనా

అ – విభాగము 5x4=20 మా.

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు – ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి ఐదింటికి సమాధానం రాయమనాలి.

ఆ – విభాగము 5x10=50 మా,

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.

## SEMESTER-IV

## COURSE 8: బాలవ్యాకరణం

**Theory** | **Credits: 4** | **4 hrs/week**

### అభ్యసన లక్ష్యాలు

1. తెలుగులో ప్రసిద్ధ వ్యాకరణాన్ని పరిచయం చేయడం, వ్యాకరణ సంజ్ఞలను, సూత్రాలను వివరించడం.
2. తెలుగుభాషలోని సంధి స్వరూపాన్ని బాలవ్యాకరణ సూత్రాల ఆధారంగా వివరించడం.
3. తెలుగుసమాసాలు ఏర్పడే తీరును బోధించడం, వ్యాకరణ సూత్రాలను విశ్లేషించడం.
4. తెలుగులోని ప్రసిద్ధ ఛందస్సులకు లక్ష్యలక్షణసమన్వయాలను బోధించడం.
5. అలంకారశాస్త్రంలోని మౌలికాంశాలను వివరించడం.

### బాలవ్యాకరణం

**యూనిట్ I. సంజ్ఞా పరిచ్ఛేదం**

1. సూత్రాలు, పరిభాష – వ్యాఖ్యానం (1 నుంచి 23 వరకు)
2. రూపసాధన
3. లఘువ్యాఖ్యలు
4. వ్యాసాలు .

**యూనిట్ II. సంధి పరిచ్ఛేదం**

5. సూత్రాలు, పరిభాష – వ్యాఖ్యానం (1 నుంచి 55 వరకు)
6. రూపసాధన
7. లఘువ్యాఖ్యలు
8. వ్యాసాలు

**యూనిట్ III. సమాస పరిచ్ఛేదం**

9. సూత్రాలు, పరిభాష – వ్యాఖ్యానం (1 నుంచి 26 వరకు)
10. రూపసాధన
11. లఘువ్యాఖ్యలు
12. వ్యాసాలు

**యూనిట్ IV. ఛందస్సు**

13. ఛందస్సు పరిచయం – గణాలు, యతి, ప్రాస
14. వృత్తపద్యాలు – ఉత్పలమాల, చంపకమాల, శార్దూలం, మత్తేభం – లక్షణలక్ష్యసమన్వయాలు
15. జాతి పద్యాలు – కందం – లక్షణలక్ష్యసమన్వయాలు
16. ఉపజాతి పద్యాలు – సీసం, ఆటవెలది, తేటగీతి – లక్షణలక్ష్యసమన్వయాలు

**యూనిట్ V. ప్రాచీన తెలుగు సాహిత్యం – విమర్శనాంశాలు**

17. అలంకారాలు - పరిచయం

18. అలంకార భేదాలు

19. శబ్దాలంకారాలు – వృత్త్యనుప్రాస, ఛేకానుప్రాస, లాటానుప్రాస, యమకం, ముక్తపదగ్రస్తం

20. అర్థాలంకారాలు – ఉపమ, ఉత్ప్రేక్ష, రూపక, అర్థాంతరన్యాస, శ్లేష

**ఆధార గ్రంథాలు**

1. కావ్యాలంకార సంగ్రహం – (వ్యా) సన్నిధానం సూర్య నారాయణ శాస్త్రి
2. ఛందోదర్పణం – అనంతామాత్యుడు
4. బాలవ్యాకరణం – వంతరాం రామకృష్ణారావు (ఘంటాపథవ్యాఖ్య)
5. కావ్యాలోకము – నండూరి రామకృష్ణమాచార్య

**సహ పాఠ్య కార్యక్రమాలు**

1. నిర్దేశించిన పాఠ్యాంశాల ఆధారంగా ప్రహేళికలు నిర్వహించడం
2. తెలుగ వ్యాకర్తలపై బృంద చర్చ నిర్వహణ
3. పాఠ్యాంశాలలోని సంధులు, సమాసాలను గుర్తించడం
4. ఉచ్చారణ, ధారణ మొదలైన అంశాలపై పోటీలు నిర్వహించడం
5. పారిభాషిక పదపట్టికలను తయారు చేయించడం.

**అభ్యసన ఫలితాలు**

1. తెలుగులో ప్రసిద్ధ వ్యాకరణాన్ని పరిచయం చేసుకుంటారు. వ్యాకరణ సంజ్ఞలను, సూత్రాలను నేర్చుకుంటారు.
2. తెలుగుభాషలోని సంధి స్వరూపాన్ని బాలవ్యాకరణ సూత్రాల ఆధారంగా గ్రహిస్తారు.
3. తెలుగుసమాసాలు ఏర్పడే తీరును వ్యాకరణ సూత్రాలద్వారా తెలుసుకుంటారు.
4. తెలుగులోని ప్రసిద్ధ ఛందస్సులకు లక్ష్యలక్షణసమన్వయాలను గుర్తించగలుగుతారు.
5. అలంకారశాస్త్రంలోని మౌలికాంశాలను వివరించగలుగుతారు.

**ప్రశ్నాపత్ర నమూనా**

అ – విభాగము 5x4=20 మా.

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి ఐదింటికి సమాధానం రాయమనాలి.

ఆ - విభాగము 5x10=50 మా,

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.

## SEMESTER-IV

## COURSE 9: జానపద విజ్ఞానం

| Theory | Credits: 4 | 4 hrs/week |
|---|---|---|

### అభ్యసన లక్ష్యాలు

1. జానపదవిజ్ఞానం పట్ల ప్రాథమిక అవగాహన కల్పించడం
2. జానపద సాహిత్యాన్ని, దాని ప్రాధాన్యాన్ని, విశిష్టతను తెలియ జేయడం
3. జానపద భాష, సంస్కృతుల వైవిధ్యాన్ని గూర్చి అవగాహన పెంచడం
4. జానపద ప్రదర్శనాకళలైన యక్షగానం, బుర్రకథ, తోలుబొమ్మలాటలు, బుర్రకథ, హరికథ, ఒగ్గుకథ, మొదలైన ప్రక్రియలను గూర్చి అవగాహన కలగజేయడం
5. మన గ్రామాల జాతీయ సంపదగా జానపదగేయాలను గుర్తించేలా చేయడం

జానపద గేయాల రచనా విధానాన్ని తెలుసుకునేలా చేయడం

జానపద గేయాలను పాడే విధానాన్ని గమనించేలా చేయడం

### జానపద విజ్ఞానం - పాఠ్యప్రణాళిక

**యూనిట్-I – జానపద విజ్ఞానం- పరిచయం**

1. జానపదవిజ్ఞానం - పరిచయం, వర్గీకరణ
2. జానపదవిజ్ఞానం - ప్రయోజనాలు
3. జానపదవిజ్ఞానం - ఆవశ్యకత
4. జానపద విజ్ఞానంపై ప్రాచ్య, పాశ్చాత్యుల కృషి

**యూనిట్ - II - జానపద సాహిత్యం - పరిచయం**

5. జానపద కవిత్వం – పరిచయం
6. జానపద గద్యాఖ్యానాలు - పరిచయం, భేదాలు
7. గేయాలు, వీరగాథలు – పరిచయం, భేదాలు
8. పొడుపు కథలు, సామెతలు - పరిచయం

**యూనిట్-III – జానపదుల భాష, సంస్కృతి**

9. జానపదులు - ఆహారం, వేషభాషలు
10. జానపదులు - నమ్మకాలు, ఆచారాలు
11. జానపదులు - పండుగలు, జాతరలు
12. జానపదులు - వైద్యం

**యూనిట్-IV జానపద కళలు**

13. తెలుగు వారి కళారూపాలు – పరిచయం

14. ప్రసిద్ధ జానపద కళారూపాలు – తోలుబొమ్మలాటలు, బుర్రకథ, హరికథ, ఒగ్గుకథ.

15. జానపద కళలు - పరిచయం

16. ప్రసిద్ధ జానపద నృత్యాలు – కోలాటం, చెక్క భజన, చిందుభాగవతం, థింసా గొరవ నృత్యం.

**యూనిట్-V జానపద గేయాలు**

17. జానపద గేయం - నిర్వచనం, లక్షణాలు

18. జానపద పద్య నాటకం – పరిచయం

19. జానపద గాయకులు – రకాలు (పిచ్చుకకుంట్లు, శారదకాండ్రు, బైండ్లవారు, వీరముష్టివారు, గొల్లసుద్దులు, జంగములు, దాసరివారు)

20. జానపద గేయాలు – జోల పాటలు, గొబ్బిళ్ళ పాటలు, కోలాటం పాటలు, భజన పాటలు

<u>ఆధార గ్రంథాలు/ వ్యాసాలు</u>


1. మిన్నేరు – నేదునూరి గంగాధరం
2. తెలుగు జానపద గేయసాహిత్యం - ఆచార్య బిరుదురాజు రామరాజు
3. జానపద సాహిత్యం- వీరగాథలు - ఆచార్య తంగిరాల సుబ్బారావు
4. తెలుగు జానపద గేయగాథలు - ఆచార్య నాయని కృష్ణకుమారి
5. ఆంధ్రుల జానపద విజ్ఞానం - ఆచార్య ఆర్.వి.యస్. సుందరం
6. జానపద విజ్ఞానాధ్యయనం - ఆచార్య జి.యస్.మోహన్
7. 'జానపదుల భాషా సారస్వతములు' వ్యాసం - డా॥ పాలెం వేణుగోపాల్ (భావవీణ ప్రచురణ, జూన్ 2020)
8. అంతర్జాలం లోని సంబంధిత ఆధారాలు


<u>సహపాఠ్య కార్యక్రమాలు</u>

1. అధ్యాపకులు:- విద్యార్థులకు తరగతిగదిలో (అవసరమైతే క్షేత్రపర్యటన ద్వారా) జానపద సాహిత్యం, భాష, సంస్కృతి, జానపదకళలు, జానపదగేయాలు అందులోని రకాలు, పరిణామ వికాసాలు, జానపద కళాకారులు తదితర అంశాల్లో అధ్యాపకులు నైపుణ్యశిక్షణ ఇవ్వాలి. స్థానిక పల్లెపాటలను, పండుగ పాటలను విద్యార్థులచేత సేకరింపజేసి పాడించవచ్చు.

2. విద్యార్థులు:- విద్యార్థులు పైన తెలిపిన జానపద సాహిత్యం, భాష, సంస్కృతి, జానపదకళలు, జానపదగేయాలు అందులోని రకాలు, పరిణామ వికాసాలు, జానపద కళాకారులు తదితర అంశాల్లో ఏదైనా ఒక విషయాన్ని క్షేత్ర పరిశీలనకు ఎంచుకోవాలి. తమ విశ్లేషణను క్రోడీకరిస్తూ, స్వీయదస్తూరీలో, పది పేజీలకు మించని ఒక నివేదికను తయారుచేసి, అధ్యాపకునికి సమర్పించాలి. క్షేత్రపరిశీలనా నివేదికకి (Fieldwork Report) విద్యార్థికి 5 అంతర్గత మార్కులు.

క్షేత్ర పరిశీలనా నివేదిక (Fieldwork Report) నమూనా:- ఎంపిక చేసుకున్న అంశం శీర్షిక, విద్యార్థి పేరు / తరగతి / క్రమ సంఖ్య తదితర వివరాలు, క్షేత్రపరిశీలనా లక్ష్యాలు, విషయ ప్రణాళిక, విషయ వివరణ, పరిశీలనా ఫలితాలు.

3. సంబంధిత కళారూపాల్లోని నిపుణులచేత ప్రదర్శనలు ఇప్పించడం,

4. అసైన్మెంట్లు, సెమినార్లు, బృందచర్చల నిర్వహణ

5. సంబంధిత అంశాలను అంతర్జాల వేదిక ద్వారా ప్రదర్శించడం.

<u>అభ్యసన ఫలితాలు</u>

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. విద్యార్థులకు జానపదవిజ్ఞానం పట్ల ప్రాథమిక అవగాహన కలుగుతుంది.

2. జానపద సాహిత్యాన్ని, దాని ప్రాధాన్యాన్ని, విశిష్టతను తెలుసుకుంటారు.

3. జానపద భాషాసంస్కృతుల వైవిధ్యాన్ని గూర్చి అవగాహన కలుగుతుంది.

4. జానపద ప్రదర్శనాకళలైన హరికథ, బుర్రకథ మొదలైన ప్రక్రియలను గూర్చిన అవగాహన ఏర్పడుతుంది.

5. మన గ్రామాల జాతీయ సంపదగా జానపదగేయాలను గుర్తిస్తూ, వాటిని రాసే విధానాన్ని, పాడే విధానాన్ని నేర్చుకుంటారు.


<u>ప్రశ్నాపత్ర నమూనా</u>

**అ – విభాగము** **5x4=20 మా.**

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి ఐదింటికి సమాధానం రాయమనాలి.

**ఆ - విభాగము** **5x10=50 మా,**

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.



**SEMESTER-IV**

**COURSE 10: మాధ్యమాలకు రచన**

| Theory | Credits: 4 | 4 hrs/week |
|---|---|---|

**అభ్యసన లక్ష్యాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. మాధ్యమాల్లోని విస్తృతి, ప్రయోజనాలపై అవగాహన పెంచడం
2. పత్రికా సంపాదకులుగా వివిధ రకాల రచనాంశాల్లో రాణించేలా చేయడం
3. ముద్రణ, ప్రసారమాధ్యమ రంగాల్లోని అవకాశాలను, ప్రాధాన్యాన్ని గమనింప జేయడం
4. ప్రసార మాధ్యమాల్లోని రచనల తీరుతెన్నులను గుర్తింప జేయడం
5. ప్రసారమాధ్యమాలకు రచనలు చేసే నైపుణ్యాన్ని సంపాదించేలా చేయడం

**మాధ్యమాలకు రచన - పాఠ్యప్రణాళిక**

**యూనిట్-1 మాధ్యమాలు – పరిచయం**

1. మాధ్యమాలు – పరిచయం, విస్తృతి
2. మాధ్యమాలు – ప్రాధాన్యం
3. మాధ్యమాలు – రకాలు
4. మాధ్యమాలు– ఉపాధి అవకాశాలు

**యూనిట్-II ముద్రణామాధ్యమం - పరిచయం**

5. వివిధ రకాల పత్రికలు - పరిశీలన
6. పత్రికా భాష శైలి, వైవిధ్యం
7. పత్రికారచన
8. భాషాపరమైన నైపుణ్యాలు

**యూనిట్-III ముద్రణా మాధ్యమం-నైపుణ్యాభివృద్ధి**

9. విరామ చిహ్నాలు - అవగాహన
10. పత్రికలు - వార్తా రచన, శీర్షికా రచన, వార్తల సంక్షిప్తీకరణ, విపులీకరణ
11. పత్రికలు –సంపాదకీయాలు, పుస్తక సమీక్షలు, ఇంటర్వ్యూ, నివేదిక
12. పత్రికలు - ప్రకటనలు, కరపత్రాల రచన

**యూనిట్-IV ప్రసార మాధ్యమం**

13. ప్రసార మాధ్యమాలు – రకాలు, పరిశీలన
14. ప్రసార మాధ్యమాలు - విస్తృతి, ప్రయోజనాలు
15. ప్రసారమాధ్యమాలు - కార్యక్రమాల నిర్వహణ, తీరుతెన్నులు
16. ప్రసార మాధ్యమాల్లోని వివిధ రచనలు - పరిశీలన, అవగాహన

**యూనిట్-V ప్రసార మాధ్యమం-నైపుణ్యాభివృద్ధి**

17. డ్రాఫ్టు రచన, స్క్రిప్ట్ రచన, స్టోరీ బోర్డు - రచనా విధానం
18. వాణిజ్య ప్రకటనలు – రచనా విధానం
19. ఇంటర్వ్యూలు - రచనా విధానం
20. ప్రత్యక్షప్రసారాలు, డాక్యుమెంటరీలు - రచనా విధానం

**ఆధార గ్రంథాలు/ వ్యాసాలు**

1. తెలుగు జర్నలిజం - బూదరాజు రాధాకృష్ణ
2. తెలుగు జర్నలిజం - రవీందర్
3. తెలుగు-మౌలిక భావనలు డా॥బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ
4. మాధ్యమాలకు రచన - డా॥ బి. ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ
5. కమ్యూనికేషన్ సిద్ధాంత పరిచయం, పత్రికల చరిత్ర - పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం ప్రచురణ
6. అంతర్జాలం లోని సంబంధిత ఆధారాలు

**<u>సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు</u>**

అధ్యాపకులు, విద్యార్థులు కలసి తప్పనిసరిగా చేయాల్సిన పనులు

1. అధ్యాపకులు:- విద్యార్థులకు తరగతి గదిలో (అవసరమైతే క్షేత్రపర్యటన ద్వారా) మాధ్యమాలకు సంబంధించిన అంశాల రచనా విధానాలపై నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. ఉదా. పత్రిక, రేడియో, టెలివిజన్, డిజిటల్ వేదికలకు రచనలు ఎలా చేయాలో మొదలైనవి.

2. విద్యార్థులు:- విద్యార్థులు పైన తెలిపిన పత్రికా రచన, రేడియో రచన, టెలివిజన్ రచన, డిజిటల్ వేదికలకు రచన మొదలైన అంశాల్లో ఒక అంశాన్ని ఎంచుకొని, పరిశీలించాలి. తమ పరిశీలనలను క్రోడీకరిస్తూ, స్వీయదస్తూరిలో, పదిపేజీలకు మించకుండా నివేదికను తయారుచేసి, అధ్యాపకునికి సమర్పించాలి. క్షేత్రపరిశీలనా నివేదికకు (Fieldwork Report) 5 అంతర్గత మార్కులు

క్షేత్రపరిశీలనా నివేదిక (Fieldwork Report) నమూనా: - ఎంపిక చేసుకున్న అంశం శీర్షిక, విద్యార్థి పేరు/ తరగతి/ క్రమ సంఖ్య తదితర వివరాలు, క్షేత్రపరిశీలనా లక్ష్యాలు, విషయ ప్రణాళిక, విషయ వివరణ, పరిశీలనా ఫలితాలు.

3. సంబంధిత రంగంలో నిపుణులను రప్పించి, వారిచేత శిక్షణ ఇప్పించడం / అతిథి ఉపన్యాసాలు ఏర్పాటు చేయడం
4. సెమినార్లు, అసైన్మెంట్లు, బృందచర్చల నిర్వహణ
5. ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి కలిగిన వారిని గుర్తించి వారిచేత కార్యక్రమాలను నిర్వహించడం

**<u>అభ్యసన ఫలితాలు</u>**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.



1. మాధ్యమాల్లోని విస్తృతి, ప్రయోజనాలపై అవగాహన పొందుతారు.

2. పత్రికా సంపాదకులుగా వివిధ రకాల రచనాంశాల్లో రాణించగలరు.

3. ముద్రణ, ప్రసారమాధ్యమ రంగాల్లోని అవకాశాలను, ప్రాధాన్యాన్ని గమనిస్తారు.

4. ప్రసార మాధ్యమాల్లోని రచనల తీరుతెన్నులను గమనిస్తారు.

5. ప్రసారమాధ్యమాలకు రచనలు చేసే నైపుణ్యాన్ని సంపాదించగలరు.

<u>ప్రశ్నాపత్ర నమూనా</u>

**అ – విభాగము** **5x4=20 మా**

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి ఐదింటికి సమాధానం రాయమనాలి.

**ఆ - విభాగము** **5x10=50 మా**

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.